Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
21-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 70

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

## అక్రమ వలసలకు ఇప్పటికిప్పుడు అడ్డుకట్ట



- అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తా
- అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం
- అట్టహాసంగా వేడుక.. హాజరైన ప్రముఖులు
- ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది. ప్రమాణస్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు.

మిగతా 2లో




# మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగువాడిగానే పుడతా

- జ్యూరిక్‌లో తెలుగు పారిశ్రామికవేత్తల భేటీలో సీఎం
- 2047 నాటికి నం.1గా తెలుగుజాతి
- ఇంతమంది యూరోప్‌లో ఉన్నారనుకోలేదు
- జైల్లో ఉన్నప్పుడే ఈ విషయం తెలుసుకున్నా
- నా కోసం 53 రోజులూ ప్రదర్శనలు చేశారు
- ఎన్నికల్లో సొంత డబ్బు ఖర్చు చేసి కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకున్నారు: బాబు

మిగతా 2లో

# రూ.1.63 లక్షల కోట్లు ఇప్పించండి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి వినతి
- ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్ రోడ్లకు రూ.45 వేల కోట్లు
- హైదరాబాద్ మెట్రో రెండోదశకు రూ.24,269 కోట్లు
- రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు నిధులివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్, : తెలంగాణలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1.63 లక్షల కోట్ల మేర నిధులను మంజూరు చేయించడంలో సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరుగుతున్న 'రాష్ట్రాల గనులు, ఖనిజాల శాఖల మంత్రుల' మూడో జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన డిప్యూటీ సీఎం.. అక్కడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వివిధ ప్రాజెక్టుల అంచనా వ్యయాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. హైదరాబాద్ చుట్టూ

మిగతా 2వ పేజీలో...



# ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

- దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు
- బాదితురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం
- ల్‌కతాలోని సిల్డా కోర్టు సంచలన తీర్పు

**కోల్‌కతా,(క్రైమ్ మిర్రర్):** కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్డా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్డా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది.

# రైతు ఆత్మహత్యలపై అధ్యయన కమిటీ

9 మంది సీనియర్ నేతలతో ఏర్పాటు: కేటీఆర్



# అమెరికాలో తెలుగు యువకుడి హత్య

- ఫుడ్ డెలివరీ చేసి వస్తుండగా దుండగుల
- కాల్పులు.. కారు, డబ్బు ఇవ్వాలంటూ ఘాతుకం
- మృతుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసి
- తండ్రి క్యాబ్ డ్రైవర్.. భూమినంతా అమ్మేసి
- ఇద్దరు పిల్లల్ని అమెరికాకు పంపిన వైనం

మిగతా 2లో

# శాసన సభల పని దినాలు పెరగాలి

- దీనిపై అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి
- కొత్త సభ్యులకు శిక్షణ ఇవ్వాలి
- అఖిల భారత సభాపతుల మహాసభలో అయ్యన్నపాత్రుడు



# స్వర్ణయుగం మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.వెళ్లారు. జో బైడెన్ దంపతులు వీరికి స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు. తేనీటి విందు తర్వాత అంతా కలిసి క్యాపిటల్‌కు బయలుదేరారు. యూఎస్ క్యాపిటల్ లోపల జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్, జార్జ్ బుష్, బరాక్ ఒబామా, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ హాజరయ్యారు. ట్రంప్ కుటుంబసభ్యులు, ట్రంప్ కీలక మద్దతుదారులు, వ్యాపార, టెక్ ప్రముఖులు ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకెర్‌బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్, టిక్‌టాక్ అధినేత షౌ చూ, వివిధ దేశాల ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డొనాల్డ్ ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలుపుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత్ తరపున హాజరైన ఎస్ జైశంకర్ ఈ లేఖను ట్రంప్‌నకు అందించారు.



**40 ఏండ్ల తర్వాత మొదటిసారి**

సాధారణంగా అధ్యక్షుడి ప్రమాణస్వీకారం యూఎస్ క్యాపిటల్‌లోని వెస్ట్ లాన్‌లో జరగాలి. ఇక్కడ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు కూడా జరిగాయి. 2.20 లక్షల టికెట్లను సైతం ప్రజలకు పంపిణీ చేశారు. అయితే, భారీగా మంచు కురుస్తున్నందున వేదికను క్యాపిటల్ లోపలి రొటుండాకు మార్చారు. దీంతో ట్రంప్ ప్రమాణస్వీకారానికి దాదాపు 600 మంది మాత్రమే హాజరయ్యారు. గత 40 ఏండ్లలో ఇలా క్యాపిటల్ లోపల అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేయడం ఇదే మొదటిసారి. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. వాషింగ్టన్‌లో ఏకంగా 25 వేల భద్రతా సిబ్బందిని మోహరించారు. భద్రతా చర్యల్లో భాగంగా 48.2 కిలోమీటర్ల ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. పోటోమాక్ నదిలో 25 కోస్ట్‌గార్డ్ ఓడలతో పెట్రోలింగ్ నిర్వహించారు.

**ఉపాధ్యక్షుడు.. తెలుగింటి అల్లుడు**

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు కావడం విశేషం. ఆయన భార్య ఉషా చిలుకూరి వాన్స్ తెలుగువారు. ఆమె తల్లిదండ్రులు క్రిష్, లక్ష్మి చిలుకూరి ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. అమెరికాలోని శాన్‌డియాగోలో ఉష జన్మించారు. యేల్ లా స్కూల్ నుంచి లా డిగ్రీ పూర్తి చేశారు. లా చదివే రోజుల్లోనే జేడీ వాన్స్‌తో ఆమెకు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. 2014లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం కెంటకీలో వీరి వివాహం జరిగింది. ఉష, వాన్స్ దంపతులకు ఎవాన్, వివేక్, మిరాబెల్ రోజ్ అనే పిల్లలు ఉన్నారు. జేడీ వాన్స్ ఉపాధ్యక్షుడు కావడంతో అగ్రరాజ్యం అమెరికా సెకండ్ లేడీ హోదా ఉషకు దక్కింది. అమెరికా సెకండ్ లేడీ అయిన మొదటి ఏషియన్ అమెరికన్, హిందూ అమెరికన్ ఉషనే కావడం విశేషం. కాగా, మిలిటరీ జర్నలిస్టుగా, రచయితగా పేరొందిన జేడీ వాన్స్ 2022లో ఓహియో సెనేటర్‌గా విజయం సాధించారు. 2016లో ట్రంప్ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించి వాన్స్ ఆ తర్వాత ట్రంప్ మద్దతుదారుగా మారి, ఏకంగా ఉపాధ్యక్షుడిగా అవకాశం పొందారు.

1946 జూన్ 14న న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో మేరి, ఫ్రెడ్ ట్రంప్ దంపతులకు డొనాల్డ్ ట్రంప్ జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా నుంచి 1968లో ఫైనాన్స్ డిగ్రీ పొందారు. 1971లో తన తండ్రి స్థాపించిన ట్రంప్ ఆర్గనైజేషన్ బాధ్యతలను స్వీకరించి విజయవంతంగా నడిపించారు. హోటళ్లు, రిసార్టులు, రియల్ ఎస్టేట్, క్యాసినోలు, గల్ఫ్‌కోర్సులు ఇలా అనేక వ్యాపారాలు చేశారు. 2004లో 'ది అప్రెంటీస్' రియాల్టీ షో ద్వారా అమెరికన్లకు పరిచయమయ్యారు. 1990లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన అథ్లెట్, మోడల్ ఇవానా జెల్నికోవాను వివాహం చేసుకున్నారు. వీరికి డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్ సంతానం. మొదటి భార్యకు విడాకులిచ్చి 1999లో నటి మార్లా మాపిల్స్ వివాహం చేసుకొని టిఫానీకి జన్మనిచ్చారు. రెండో భార్యకు విడాకులిచ్చి 2005లో స్లొవేనియా మాజీ మోడల్ మెలానియాను వివాహం చేసుకున్నారు. వీరికి బారన్ విలియం ట్రంప్ అనే కుమారుడు ఉన్నాడు.

# రూ.1.63 లక్షల కోట్లు ఇప్పించండి

(మొదటి పేజీ తరువాయి)

చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టుకు 2016లో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని కిషన్‌రెడ్డికి గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లని.. దీని భూసేకరణ కోసం 50 శాతం మేర ఖర్చును భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) నుంచి ప్రతిపాదిత రీజినల్ రింగు రోడ్డు వరకూ అభివృద్ధి చేయాలనుకుంటున్న 10 గ్రీన్ ఫీల్డ్ (కొత్త) రేడియల్ రోడ్లకు రూ.45,000 కోట్లు అవసరమని, వీటిని మంజూరు చేయించాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ కింద 76.4 కిలోమీటర్ల మేర కొత్త కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని, ఇందుకుగాను రూ.24,269 కోట్లు కావాలని విజ్ఞప్తి చేశారు. మూసీ నది తీరాభివృద్ధి ప్రాజెక్టు కింద.. మూసీ నది పునరుజ్జీవ చర్యలు, బాపుఘాట్ వద్ద గాంధీ సరోవర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఈ ప్రాజెక్టుకు రూ.14,100 కోట్లు అవసరమని తెలిపారు. గోదావరి నుంచి 5 టీఎంసీల నీటిని మళ్లించి మూసీ నదిని శుద్ధి చేయాలని నిర్ణయించామని, దీనికి రూ.7,440 కోట్లు కావాలని వివరించారు. హైదరాబాద్ మహా నగరంలో 7,444 కిలోమీటర్ల పొడవునా సీవరేజ్ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించామని, ఈ ప్రాజెక్టు వ్యయం రూ.17,212.69 కోట్లు అని తెలిపారు. వరంగల్ నగరంలో భూగర్భ మురికినీటి వ్యవస్థను అభివృద్ధి చేయడానికి రూ.4,170 కోట్లతో ప్రణాళికను రూపొందించామన్నారు. బందరు పోర్ట్ నుంచి హైదరాబాద్ డ్రై పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని ప్రతిపాదించామని.. దానికి అవసరమైన రూ.17,000 కోట్లను ఇప్పించాలని కోరారు. రాష్ట్రంలోని గోదావరి లోయ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించాలన్నారు. ఇలా అన్ని ప్రాజెక్టులకూ కలిపి మొత్తం రూ.1,63,559.31 కోట్లు అవసరమని.. ఈ నిధులను కేంద్రం నుంచి మంజూరు చేయించాలని కిషన్‌రెడ్డిని కోరారు. అలాగే.. సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అన్నిరకాల అనుకూలతలూ హైదరాబాద్‌కు ఉన్నాయని.. కాబట్టి, హైదరాబాద్‌ను కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్'లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## క్లస్టర్ వ్యవస్థకు కొత్తరూపు

అమరావతి, : గ్రామ పంచాయతీల వ్యవస్థ బలోపేతానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధి సంస్థలుగా తీర్చిదిద్దడానికి చర్యలు ప్రారంభించారు. గతంలో గ్రామ పంచాయతీలను ఆదాయపరంగా గ్రేడ్లుగా విభజించారు. ఆ విధానం వల్ల అధిక జనాభా కలిగిన గ్రామ పంచాయతీలకు పలు అంశాలల్లో నష్టం వాటిల్లుతోంది. దీంతో సిబ్బంది సర్దుబాటు అసంబద్ధంగా ఉందని గమనించిన ఉపముఖ్యమంత్రి.. గ్రామ పంచాయతీలను ఆదాయపరంగానే కాకుండా జనాభాను కూడా దృష్టిలో ఉంచుకుని పంచాయతీల గ్రేడ్లను పునర్యవస్థీకరించాలని నిర్ణయించారు. దానిపై అధ్యయనం కోసం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇచ్చే సిఫారసులను దృష్టిలో ఉంచుకుని గ్రేడ్‌లను పునర్వ్యస్థీకరిస్తారు. ఆ గ్రేడ్‌ల ఆధారంగా సిబ్బందిని నియమిస్తారు. పంచాయతీరాజ్‌శాఖ నుంచి నలుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. జిల్లా యూనిట్‌గా 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకుని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది.

## రైతు ఆత్మహత్యలపై అధ్యయన కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్,: రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభపరిస్థితులపై అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో 9 మందితో ఏర్పాటుచేసిన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నట్లు తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తిస్తుందని చెప్పారు. ఏడాదిలో వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేస్తుందని వివరించారు. క్షేత్రస్థాయి దుర్భర పరిస్థితులను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయశాఖ మంత్రికి, బీఆర్ఎస అధినేత కేసీఆర్‌కు నివేదికను అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని ఇప్పటికే 400 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళనకరమన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చ్టేసలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న సదుద్దేశంతోనే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ప్రశ్నిస్తూ.. రేవంత్‌రెడ్డికి చుక్కలు చూపించాలని, ఒక కార్మికునికి కష్టం వేస్త అందరూ కలిసి ఉద్యమించాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. క్యాలెండర్‌ను తేదీలు మారేదిగా కాకుండా.. పోరాటాలు చ్టేసలా విధంగా ఉపయోగించాలన్నారు. మే 1 కార్మిక దినోత్సవం వరకు ప్రభుత్వం తమహామీలు అమలు చేసేలా 15 రోజులకో కార్యక్రమాన్ని రూపకల్పన చేసుకొని ఉద్యమించాలని సూచించారు.

## అమెరికాలో తెలుగు యువకుడి హత్య



నల్లగొండ, అమెరికాలో ఉన్నత చదువు పూర్తిచేసుకున్న కుమారుడు, త్వరలో మంచి కొలువు సాధించి, కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటాడని ఆశించిన ఆ తల్లిదండ్రులకు దిగ్భ్రాంతికరమైన వార్త చెవినపడింది! తమ కుమారుడు ఇక లేడని.. దేశం కాని దేశంలో దుండగుడి కాల్పులకు ప్రాణాలొదిలాడని తెలియడంతో కంటికిమంటికీ ధారగా రోదిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన చంద్రమౌళి కుటుంబం నల్లగొండ తిరుమలనగర్ కాలనీలో స్థిరపడింది. ఐదేళ్ల క్రితం చంద్రమౌళి, జీవనోపాధి కోసంతన కుటుంబంతో కలిసి హైదరాబాద్ వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు రవితేజతో పాటు కూతురు ఉంది. రవితేజ(27) హైదరాబాద్‌లో బీటెక్ చేశాడు. తనకున్న భూమినంతా విక్రయించి కుమారుడిని 2022లో కుమార్తెను 2023లో ఎంఎస్ చదివేందుకు అమెరికా పంపాడు. రవితేజ అక్కడ మాస్టర్స్ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. తాత్కాలికంగా ఓ చైనీస్ రెస్టారెంట్‌లో ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. భారత కాలమాన ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఫుడ్ డెలివరీ చేసేందుకు కారులో ఓ కస్టమర్ ఇంటికి వెళ్లాడు. ఇద్దరు దుండగులు రవితేజపై కాల్పులు జరిపి, ఆయన కారును అపహరించుకుపోయారు. ఇక్కడ తెల్లవారుజామునే లేచి ఉదయం నడకలో ఉన్న రవితేజ తండ్రి చంద్రమౌళికి అమెరికాలోని సమీపబంధువు నుంచి ఫోనొచ్చింది. అమెరికాలో దుండగుల కాల్పులకు రవితేజ చేతులకు బుల్లెట్ గాయాలయ్యాయని, ఏ ప్రమాదం లేదని చెప్పాడు. అయితే, కొద్దిసేపటికే జరిగిన ఘోరం ఆయనకు తెలిసిపోయింది. 'ఎన్నో కలలతో అమెరికా వెళ్లిన మా కుమారుడు, విగతజీవిగా వస్తాడని అనుకోలేదు. ఈ విషాదాన్ని మా గుండెలు తట్టుకుంటాయా? మాకు ఇక దిక్కెవరు?' అంటూ సువర్ణ-చంద్రమౌళి దంపతులు రోదించారు.

## మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగువాడిగానే పుడతా

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్తుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. 2023 ఆగస్ట్ 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశంలో తీవ్ర సంచలనాన్ని రేపింది. మొదట కోల్‌కతా పోలీసులు ఈ కేసు విచారణ ప్రారంభించగా.. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే స్పెషల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ.. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే అందులో చేర్చింది. అయితే ఈ ఘటనలో సామూహిక అత్యాచారం విషయాన్ని ఛార్జిషీట్‌లో పేర్కొనలేదు. ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్ ని గతేడాది ఆగస్ట్ 10వ తేదీన కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అరెస్ట్ అయిన ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంఛార్జ్ అభిజిత్ మండల్‌లకు ఇప్పటికే బెయిల్ లభించింది. ఈ ఘటనలో సాక్ష్యాలు తారుమారు చేశారనే ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. అరెస్ట్ తర్వాత 90 రోజుల్లో పోలీసులు, సీబీఐ ఛార్జ్‌షీట్ ÷ల్ చేయకపోవడంతో వారికి బెయిల్ వచ్చింది. జంజయ్రాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. అతడు మరణించే వరకు జైల్లోనే ఉంచాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అలాగే సంజయ్‌రాయ్‌కు రూ.50 వేల జరిమానా సైతం కోర్టు విధించింది. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసింది.

## శాసన సభల పని దినాలు పెరగాలి



అమరావతి, శాసన వ్యవస్థలోని ఆర్థిక, పాలనా వ్యవహారాల్లో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోవడం రాజ్యాంగ మౌళిక సూత్రాన్ని ఉల్లంఘించడమేనని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. 'రాజ్యాంగ విలువలను సుసంపన్నం చేయడంలో చట్టసభల పాత్ర' అనే అంశంపై పట్నాలో జరిగిన 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. దీనిపై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శాసనసభ పని దినాలు తగ్గితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుందని, ఏడాదిలో కనీసం 75 రోజులు సమావేశాలు జరుపుకోవాలన్నారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరణ చేయాలన్నారు. చట్టసభలకు కొత్తగా ఎన్నికైన వారికి అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు.



# భద్రాద్రి జిల్లాలో విషాద ఘటన

## బోధన చేస్తూ..గుండెపోటుతో టీచర్ హఠాన్మరణం

**భద్రాద్రి కొత్తగూడెం, (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతకాలంలో రోజురోజుకీ గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి. ఆ వయస్సు..ఈ వయస్సు అనే తేడా లేకుండా..చిన్న పిల్లలు నుంచి పెద్ద వయస్సు వరకు హార్ట్ స్ట్రోక్‌తో మరణిస్తున్నారు..ఇది ఆందోళన కలిగిస్తోంది..ఉరుకుల పరుగుల జీవితం, స్ట్రెస్ ఆహారపు అలవాట్లు ఇవ్వన్నీ గుండెపోటుకు కారణం అవుతున్నాయి..అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు.. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్లాస్ రూమ్‌లో పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(44) ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మరణించాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. దీంతో విద్యార్థులు ,తోటి ఉపాధ్యాయులు.. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. రమేష్ ప్రతి రోజూ ఖమ్మం నుంచి ఇల్లందు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు రమేష్ ఎప్పటి లాగానే ఇల్లందుకు చేరుకోగానే చాతిలో కొంచెం నొప్పి అనిపించడంతో.. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గ్యాస్ సమస్యకు సంబంధించిన టా÷-లబెట్స్ తీసుకొని వేసుకున్నారు. కాస్త ఉపశమనం అనిపించగానే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలకు వెళ్లి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.తోటి ఉపాధ్యాయులు ఆయన్ను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సిపిఆర్ చేసి విశ్వప్రయత్నం చేసినప్పటికీ ప్రాణాలు నిలవలేదు. పరీక్షించిన వైద్యులు ఉపాధ్యాయుడు మృతి చెందాడని తెలపగానే తోటి ఉపాధ్యాయులు , విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఫిజిక్స్ బోధిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట

## మైలారం గ్రామంలో ఆందోళనకు దిగిన స్థానికులు... ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత

**నాగర్ కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ? గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ఉధృతం చేశారు. గ్రామంలోనికి పోలీసులను రానీయకుండా ముళ్లకంచెలు వేశారు. మైలారం గ్రామస్తులు చేపట్టిన ఈ ఆందోళనకు మద్దతు తెలపడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చిన పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ లను కూడా పోలీసులు వెల్దండ వద్ద అడ్డగించి అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. దీంతో మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్థుల నిరసన కొనసాగుతోంది. అయితే రైతులు, గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అక్రమ అరెస్టులు ఆపాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేసారు. గ్రామానికి పోలీసులు రాకుండా కంచె ఏర్పాటు చేశారు. మైలారం గ్రామంలో ఉండే గుట్టపై క్వార్ట్జ్ ఖనిజాలను మైనింగ్ చేసేందుకు అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా అక్కడ మైనింగ్ జరుగుతోంది. అనుమతుల నియమాలకు వ్యతిరేకంగా ఈ మైనింగ్ జరుగుతోందని పేర్కొంటూ గ్రామస్తులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేపట్టారు. మైనింగ్‌పై ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని, గ్రామ తీర్మానం కూడా ఫేక్‌గా సృష్టించి మైనింగ్ జరుపుతున్నారని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేందుకు ఇటీవల హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ హరగోపాల్ కూడా సంఘీభావం తెలిపారు. దీంతో సోమవారం నుంచి రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని గ్రామ సభ తీర్మానించింది. దీనికి హరగోపాల్‌ను ముఖ్య అతిథిగా పిలిచారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం తెల్లవారుజాము 4 గంటలకు గ్రామానికి వచ్చి నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మహిళలు గ్రామంలో రోడ్డుకు అడ్డంగా కంచె వేసి పోలీసులు రావద్దంటూ మహిళలు పురుగుల మందు డబ్బాలు పట్టుకుని నిరసన చేపట్టారు. చాలా కాలంగా మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో మైలారం గ్రామంలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. మైలారం మైనింగ్ వెలికితీత కార్యక్రమాన్ని నిలిపివేయాలని గత మూడు నెలలుగా ఆ గ్రామస్తులు శాంతియుత పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని మహిళలను, రైతులను అరెస్ట్ చేశారు. అలాగే అచ్చంపేటలో ఉన్న మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది.





# కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

## పసుపుబోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు

**సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాం లోనే అంబేద్కర్ కి అవమానం జరిగింది. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదు.కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు. 1950 లో నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమ్జంగ÷న్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని రఘునందన్ రావు విమర్శించారు.

# మంచు మనోజ్‌కు షాక్

## మోహన్‌బాబు వల్లే బాగుపడ్డామని హాస్టల్ యజమానులు వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మంచు మనోజ్‌కు తిరుపతి ఏ రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. "మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు. హాస్టల్స్ విద్యార్థులకు యాజమాన్యంతో సమస్యలు లేవు.. వర్సిటీల యాజమాన్యంతోనూ విద్యార్థులకు సమస్యలు లేవు. మాకు ఏ సమస్యలు లేవు... ఒకవేళ ఉన్నా వాటిని మోహన్ బాబు, మంచు విష్ణుతో చెప్పుకుంటాం.. వారు మా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తారు" అని అన్నారు. "మోహన్ బాబు స్థాపించిన విద్యాసంస్థల వల్లే ఈ ప్రాంతంలో భూముల అభివృద్ధి జరిగింది. పండుగ రోజు మీరు విశ్వవిద్యాలయాల గేటును తన్నటం చూసి ఆశ్చర్యపోయాం.. ఎంతో మందికి ఉద్యోగాలను ఉపాధిని అందించిన విశ్వవిద్యాలయాలవి.. మనోజ్ మీ స్వార్థం కోసం మా బ్రతుకులతో ఆడుకోకండి.. మమల్మి రోడ్డుకి లాగకండి. మీకు, మీ కుటుంబసభ్యులకు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి. మా సమస్యలను మీకు చెప్పుకున్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరికాదు. మనోజ్ చెప్పింది పచ్చి అబద్ధం. అత్యంత దారుణం" అంటూ ఏ.రంగంపేట, సాయినాథ్ ప్రైవెట్ హాస్టల్స్ యాజమాన్యం లేఖలో పేర్కొంది. తిరుపతిలోని 39 మంది హాస్టల్స్ ప్రతినిధులు సంతకాలు చేసి లేఖ రాశారు. కాగా.. తిరుపతిలోని మోహన్ బాబు విద్యాసంస్థల్లో విద్యార్థులు సమస్యల్లో ఉన్నారని మంచు మనోజ్ ఎక్కడ మీడియాతో మాట్లాడినా పదేపదే చెబుతున్నారు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న హాస్టల్ యజమానులు.. విద్యార్థులను దోచుకుంటున్నారని, పెద్ద మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని, సరైన భోజనం పెట్టడం లేదని మనోజ్ చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా హాస్టల్స్ సిబ్బందితో యాజమాన్యం కుమ్మక్కై.. హాస్టల్స్ పరిస్థితిపై విద్యార్థులు చెప్పినా.. వారికే చెడు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని... హాస్టల్స్ దోపిడీని ప్రశ్నించాలని మనోజ్ చెబుతూ వస్తున్నారు. అయితే మనోజ్ చెబుతున్నవన్నీ అబద్దాలే అని లేఖలో హాస్టల్స్ యాజమాన్యం పేర్కొంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాల్సి పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యలు, హాస్టల్‌లో సౌకర్యాలు, భోజన సదుపాయాలు, ఫీజుల వివరాలపై ప్రభుత్వం విచారణ జరపాల్సిన అవసరం ఈ లేఖ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

## కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు.. మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్

## అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హెూంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హెూంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హెూంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

# అవినీతిమయంగా రేవంత పాలన

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణ

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** రేవంత్ ప్రభుత్వ పాలన పూర్తి అవినీతి మయంగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన గౌరవ ధివస్‌పై సోమవారం వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పసుపు బోర్డు దేశానికే గర్వకారణమని చెప్పారు. పసుపు బోర్డు సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 13 కుంభకోణాలు జరిగాయని.. వాటిని ఆధారాలతో సహా బయట పెట్టినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎఫ్.అర్.బి.ఎం పరిధిని దాటి విపరీతంగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఇన్ని అప్పులు చేసినప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా ఎందుకు పూర్తిగా అమలు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు.



# కక్షసాధింపు రాజకీయాలు సరికాదు

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కక్ష సాధింపు రాజకీయాలకు తాను వ్యతిరేకం అని మాజీఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రివైంజ్ పాలిటిక్స్‌పై జగ్గారెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. అయినా రివైంజ్ పాలిటిక్స్ ఏ పార్టీకి మంచిది కాదని సూచించారు. అలాంటి రాజకీయాలు చేసే వాళ్లు అధికారం పోయాక బాధ పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య.. రివైంజ్ పాలిటిక్స్ చేయలేదన్నారు. ఎవరైనా తనకు నష్టం చేసినా.. తానెవ్వరికీ నష్టం చేయను అని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. కాకపోతే రాజకీయ యుద్ధం మాత్రం చేస్తామని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకుడైనా? డబ్బులు తీసుకోకుండా రాజకీయం చేస్తున్నట్లుగా ఎవరైనా ఒప్పుకుంటారా..?, తనతో సహా పైసలు ముట్టుకోకుండా రాజకీయం చేయని నాయకుడెవరూ ఉండరని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఎపిని అభివృద్ధి బాట పట్టిస్తున్న బాబు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## తదుపరి సిఎం లోకేశ్ అంటూ మంత్రి భరత్ వ్యాఖ్యలు

**జ్యూరిచ్, (క్రైమ్ మిర్రర్):** సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాట పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. జ్యూరిచ్‌లో పారిశ్రామికవేత్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగువాళ్లు సాధించలేనిది ఏమీ లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారని.. తెలుగువాళ్లు ఏ దేశంలోనైనా.. ఎక్కడైనా రాణించగలరన్నారు. ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లను కలవాలనేదే చంద్రబాబు విధానమని.. అన్ని రంగాల్లో చంద్రబాబే తమకు స్ఫూర్తి అని వెల్లడించారు. '201924 మధ్య తెలుగు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారు. భవిష్యత్ అంధకారం అనుకునే సమయంలో తెలుగు ప్రజలంతా ఐకమత్యంతో ఊహించని విధంగా ఎన్నికల ఫలితాలు చూపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏపీ ప్రజల్లో నమ్మకం కలిగింది. దేశం, ప్రపంచంలో ఏ ప్రముఖ కంపెనీని చూసినా తెలుగువారే కీలక భూమిక పోషిస్తున్నారు. డెన్మార్క్, బెల్జియం నుంచి నేరుగా ఏపీకి విమాన సర్వీసులు నడిచేలా కనెక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు చేస్తున్నాం' అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి దార్శనిక నేత చేతుల్లో ఆంధప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు సురక్షితంగా ఉందని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీనియర్లు, జూనియర్ల కలయికతో ఏపీ కేబినెట్ పటిష్ఠంగా ఉందన్నారు. రిలయన్స్, ఎన్టీపీసీ, టాటా లాంటి పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. ఏపీకి సీబీఎన్ అనే బ్రాండ్ ఉందని.. ఆ బ్రాండే రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొస్తోందని చెప్పారు. ఆంధప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని సానుకూల పరిస్థితులున్నాయని మంత్రి భరత్ అన్నారు. లోకేశ్ తమ భవిష్యత్ నేత అని, ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవన్నారు. లోకేశ్ ఉన్నత విద్యావంతుడే కాక, తండ్రి తరవాత అంతటి విజన్ ఉన్న నేత అన్నారు.

## ఎడిటోరియల్



# సవాళ్లతో చట్టాలను చులకన చేస్తారా ?

### అనుమతి లేకుండా డబ్బులు ఎలా బదిలీ చేశారు

### దబాయింపు రాజకీయాలతో ప్రజలు వంచిస్తారా

### కెటిఆర్ సవాళ్ల రాజకీయాలపై సర్వత్రా విమర్శలు

**ఫా**ర్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. గురువారం ఉదయం ఈడీ విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది.



**ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. మరో పదిరోజుల్లో బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు సిద్ధమవుతున్న వేళ..ఈ దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉంది. ఎవరిదారి వారిది అన్న చందంగా ప్రభుత్వం నడుస్తోంది.**



# రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ ?

ధరలు అదుపులోకి రావడం లేదు. నిరుద్యోగం తీరడం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. కానీ బడ్జెట్‌లో దిగుమతి సుంకాలు పెంచే ప్రయత్నం చేస్తామని అంటున్నారు. ఇలా చేయడం వల్ల రూపాయి విలువ పెరుగుతుందనుకుంటే పొరపాటు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగిం చుకుని వస్తూత్పత్తిన పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే..రూ. 87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో..వేటిని జివిఎస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. 2014లో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ రూపాయి పతనం గురించి చేసిన వ్యాఖ్యలు అందరూ గుర్తుకు తెచ్చుకోవాల్సిన తరుణమిది. దేశ రక్షణ గురించి గానీ,రూపాయి పతనం గురించి గానీ మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మోదీ అప్పట్లో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు, ఆయన ప్రధాని కావాలని కోరుకున్న ప్రముఖులంతా రూపాయి పతనం మీద చేసిన వ్యాఖ్యలు అప్పుడే మరచిపోలేం.ఎందుకంటే రూపాయి పతనం అప్పటి కన్నా వేగంగా పతనం అవుతోంది. అప్పట్లో రూపాయి గురించి గుండెలుబాదుకున్న వారంతా ఇప్పుడు ఎందుకో నోరువిప్పడం లేదు. ఇప్పుడు రూపాయి పతనం ఎంతగా పడిపోతున్నా ఎందుకనో మన మైనముని మోడీ మాత్రం నోరు విప్పడం లేదు. మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ దెప్పి పొడిచిన మోడీ ఇప్పుడు తాన అతిపెద్ద మౌనమునిగా మారారు. రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో ఆర్థిక నిపుణుల్లో ఆందోళన నెలకొంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలు ఇవ్వడం లేదు. సెప్టెంబర్ నెల నుండి రూపాయి పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడి పోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ ప్రభుత్వానికి ఈ విషయమే పట్టని.. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. రూపాయి విలువ తగ్గిపోతోంది కాబట్టి మన జేబులో డబ్బు ఎక్కువగా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. అందువల్ల దిగుమతులపై సుంకాలు విధిస్తే సరిపోతుందన్న భావనలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇదొక్కటే సరిపోదు. మనదేశ ఎగుమతులు పెరగాలి. మన మార్కెట్ పెరగాలి. మన వస్తువులు ప్రపంచాన్ని తాకాలి. అప్పుడే రూపాయికి బలం చేకూరుతుంది. మేకిన్ ఇండియా నినాదంగా మారడంతో వస్తూత్పత్తి పడిపోయింది. కార్మికులు పనులు లేకుండా పస్తులు ఉంటున్నారు. అందుకే గత పదేళ్ళలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో నెలకు రూ.10వేలు సంపాదించేవారు

సంసరాన్ని ఈడ్చుకుని వచ్చేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నెలకు దాదాపు రూ.50వేల దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా అంటే లేదు. కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే. పదేళ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 87 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఇదివరకు కూరగాయలు కొంటే 100 రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500 రూపాయలు పెట్టినా నిండట్లేదు. ఒక్క కూరగాయలే కాదు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యావసరం ధరా పెరుగుతూనే ఉంటుంది.

ఇప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు కూడా దారుణంగా పెరిగాయి. పప్పుల ధరలు 250కి కిలోగా ఉన్నాయి. ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతాయి. మనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం, భారీగా చెల్లింపులు జరుపు తున్నాం కనుక విలువ ప్రభావం ఇక్కడ అధికంగా ఉంటుంది. కోడిగుడ్డు ఒక రూపాయి నుంచి గత సంవత్సరం 5 రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం 7 రూపాయలు అయ్యింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చు, కూలీ వేతనాలు, నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బలమైన అడుగులు పడకపోతే, భారతదేశం మరింతగా నష్టపోవడం ఖాయం. మన ఎగుమతులను, ఉత్పాదకత సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయి స్థిరీకరణ చేయవచ్చు. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పి, ఉన్నవాటి సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురికొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించాలి. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలి. మనకు సహజవనరులతో పాటు, మానవ వనరులు విశేషంగా ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని వస్తూత్పత్తని పెంచుకుంటే తప్ప ముందుకు సాగలేం. ఇలాగే మీనమేషాలు లెక్కిస్తూ జివిఎస్టీ పెంచడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని చూస్తే సామాన్యుల బతుకులు ఛిద్రం కాగలవని గుర్తించాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## 21 నుంచి ఇక సర్వ దర్శనాలకు టిటిడి ఏర్పాట్లు

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రస్తుతం వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఈనెల 10 నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. దాదాపు పది రోజుల పాటు టీటీడీ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించింది . దీంతో పెద్ద సంఖ్యలతో భక్తులు తిరుమల శ్రీవారిని వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించి దర్శనం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఏడురోజులుగా వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. లక్షల్లో భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నట్లు టీటీడీ అధికారులు చెబుతున్నారు.మరో మూడు రోజుల పాటు ఈ దర్శనాలు కొనసాగనున్నాయి. ఈనెల 19వ తేదీతో వైకుంఠ ద్వార దర్శనాలు ముగియనున్నాయి. వైకుంఠ ద్వార దర్శనం నేపథ్యంలో తిరుమలలో అన్ని సేవలను టీటీడీ రద్దు చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా సామాన్య భక్తులకే స్వామి వారి దర్శనం కల్పించేలా ఏర్పాటు చేశారు టీటీడీ అధికారులు. కాగా.. ఈనెల19తో వైకుంఠ ద్వార దర్శనాలు ముగియనున్న నేపథ్యంలో శ్రీవారి భక్తులకు టీటీడీ శు భవార్త చెప్పింది. శ్రీవారి సర్వదర్శనాలను 20 నుంచి పునరుద్ధరించబోతోంది. అందుకోసం ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించి టీటీడీ ఈవో శ్యామలరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొని సర్వదర్శనాలపై చర్చలు జరిపారు. నెల 19తో వైకుంఠ ద్వార దర్శనం ఎస్-ఎస్‌డీ టోకెన్ల జారీ ముగియనుంది. ఈనెల 20న స్వామి వారి సర్వదర్శం కోసం వచ్చే భక్తులకు 19న ఎస్ఎస్‌డీ టోకెన్లను జారీ చేయరని.. వారు సర్వదర్శనం క్యూలైన్‌లలో నేరుగా స్వామివారిని దర్శించుకోవచ్చని టీటీడీ ఈవో వెల్లడించారు.

## ఉమ్మడి ఎపి కోసం ఆనాడు గట్టిగానే పోరాడాం

**మాజీ ఎంపి టిజి వెంకటేశ్ వెల్లడి**



**ఆం**ధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంగా ఉండాలని పోరాటం మొదలు పెట్టింది తానేనని, రాయలసీమ ప్రాంతం వెనకబడిందని ఆధారాలతో సహా రాజకీయ పార్టీలకు ఇచ్చామని.. అప్పుడు ప్రణబ్ ముఖర్జీ మాకు పూర్తి మద్దతు తెలిపారని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. విడిపోతే నష్టపోయేది రాయలసీమేనని ఆనాడు గట్టిగా వాదించామని చెప్పారు. శుక్రవారం ఆయన కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ విభజనకు అప్పటి సిఎంగా ఉన్న రోశయ్య మద్దతు తెలపలేదని చెప్పారు. ట్యాంకు బండ్‌పై విగ్రహాలు పగలకొడుతున్నప్పుడు శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం పగలగొట్టే ముందు మాపై దాడి చేయండని కోరానని.. వెంటనే ఆందోళన కారులు మమ్మల్ని గౌరవించి వెనక్కి వెళ్ళారన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలు చేసే దిశగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చర్యలు మొదలు పెట్టాలని, విభజన హామీల అమలుకు తెలంగాణ పొలిటికల్ పార్టీలు కూడా సహకరిం చాలని టీజీ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఎపీలో కేంద్రం నిధులు ఇచ్చే ప్రాజెక్టులే వేగంగా ముందుకు వెళ్తున్నాయని, తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు ముఖ్యమైన ప్రాజెక్టులపై దృష్టి సారించాలని టీజీ వెంకటేష్ సూచించారు. ఏపీ పారిశ్రామిక వేత్తలు తెలంగాణలో ట్యాక్సులు కడుతున్నారని, అందులో మనకు రావాల్సిన షేర్లు రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీనిపై చొరవ తీసుకోవాలన్నారు. సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జితో ప్రాజెక్టు చేపట్టాలని కేంద్ర మంత్రి గడ్కరిని కోరానని, అందుకు గడ్కరి అంగీకారం తెలిపారన్నారు. కానీ గత ప్రభుత్వం అందుకు ప్రతిపాదనలు పంపక పోవడం వల్ల ఆ ప్రాజెక్టు వెనక్కి వెళ్లిందన్నారు. రాయలసీమ డిక్లరేషన్‌ను అమలు చేసి తీరుతామని, గత ప్రభుత్వం అనుమతి లేకుండా పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తి పోతల పథకం చేపట్టిందని, దీంతో ఆ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిందని, భారీగా ప్రజాధనం వృథా అయిందని టీజీ వెంకటేష్ అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రాయలసీమలో పారిశ్రామిక విప్లవం వస్తోందని, తన కుమారుడు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సీమలో ప్రాజెక్టుల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, ఆయకట్టు మొత్తానికి నీరు అందించేలా కాలువల పనులు చేపట్టాలన్నారు. వైఎస్సార్‌సీపీ, వామపక్ష పార్టీలు ఇంకా నిషాలో ఉన్నాయని, కేంద్రం పెద్దల నిర్ణయం మేరకే రాష్ట్ర నాయకత్వ మార్పు ఉంటుందని టీజీ వెంకటేష్ అన్నారు. బీజేపీ పెద్దలు.. మెగాస్టార్ చిరంజీవి స్నేహ పూర్వకంగా ముందుకు వెళ్తున్నారని, తదుపరి విషయాలు తనకు తెలియవని అన్నారు.

సీఎం చంద్రబాబు అనుభవం వల్ల కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలన అద్భుతంగా ఉందని కొనియాడారు. డోన్ టీడీపీ నాయకుడుపై దాడి చేసిన వారిని రెండు రోజుల్లో అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు మొదలవు తాయని, గత ప్రభుత్వంలో ఆలయాలపై ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్నూల్‌కు హైకోర్టు బెంచ్ గతంలోనే వచ్చేదని, కానీ కొంతమంది న్యాయవాదులు ఆందోళనలు చేయడం వల్ల ఆగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తుందని టీజీ వెంకటేష్ అశాభావం వ్యక్తం చేశారు.

# కాశీ విశ్వేశ్వర పుణ్యక్షేత్రం 55 పర్యాయాలు దర్శించుకున్న మాదాసు అనంత రాములు

## పుణ్య దంపతులకు ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 20 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ శ్రీ వీరాంజనేయ శివాలయ దేవాలయ ముఖ్య సలహాదారుడు 72 వయస్సు గల మాదాసు అనంత రాములు, వారి సతీమణి సువర్ణ మహాకుంభమేళ పుణ్య నదులలో మూడు పర్యాయాలు స్నానమాచరించి, ఆ మహా దేవుడు కాశీ విశ్వేశ్వర పుణ్యక్షేత్రం 55 పర్యాయాలు దర్శించుకుని సోమవారం తిరుగు ప్రయాణంగా పాపిరెడ్డి నగర్ కు విచ్చేసిన సందర్భంగా మాదాసు అనంత రాములు దంపతులకు ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రామిరెడ్డి ఇతర నాయకులతో కలిసి ఆ పుణ్యదంపతులను ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి యాత్రలు మరెన్నో చేసుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం అని అన్నారు. అలాగే ఆలయ సేవ చేసుకుంటూ ఆయురారోగ్యాలతో వుండాలని వేద పండితులు వేంకటాచార్యులు, గంగాధర్ పంతులు వారిని ఆశీర్వదించారు. కార్యక్రమములో ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, అక్కి రెడ్డి, దశరథ్, తిరుపతి రెడ్డి, శరత్ రెడ్డి, కిరణ్, నరహరి గౌడ్, శ్రీనివాస్ రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లకు ధరఖాస్తులు చేసుకోవాలి

### మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్ సూచించారు. నేటి నుంచి జరిగే వార్డు సభల సందర్భంగా కొత్త రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎవరైనా అభ్యర్థులు ఉంటే ధరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. సంబంధిత వార్డు సభలలో అభ్యర్థులు తమ ధరఖాస్తులు అందించేలే ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే ప్రజలకు దీనిపై పూర్తి అవగాహన కల్పించామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం దీనికి సహకరిస్తు లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు చేసుకునేలా చూడాలన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని వినతి




**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలం జాన్ పహాడ్ రోడ్ లో 13వ వార్డు నందు గల పూలతోట ఏరియా లోని జూలూరి అశోక్ వీదిలో డ్రైనేజీ కాలువ సమస్య పరిష్కరించాలని సోమవారం నేరేడుచర్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ లేకపోవడంతో ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కావడంతో పాటు పాదాచారులు, వాహనదారులు జారి కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే కొత్త డ్రైనేజీ కట్టించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్ , ఉరిమళ్ళ రామమూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి , బూత్ అధ్యక్షులు కాలం నాగయ్య , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామ సభలు

### మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్ కుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** నేటి నుంచి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజుల పాటు గ్రామ సభలు చేపడుతున్నామన్నారు. 21వ తేదీన పంచవటి కాలనీ కమ్యూనిటీహాల్‌లో మణికొండ 1,2,3,4,14 వార్డుల గ్రామ సభ ఉంటుందన్నారు. నోడల్ ఆఫీసర్‌గా డిప్యూటీ ఈఈ శివసాయి ఉంటారన్నారు. సాయిరామ్‌నగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో పుప్పాలగూడ 5,6 వార్డుల గ్రామ సభ ఉంటుందని నోడల్ ఆఫీసర్‌గా మేనేజర్ బి.శ్రీధర్ ఉంటారన్నారు. 22వ తేదీన ఎంపీపీఎస్ నెక్నాంపూర్‌లో నెక్నాంపూర్ 7,8,9 వార్డులో గ్రామ సభలు మేనేజర్ బి.శ్రీధర్ పర్యవేక్షనలో జరుగుతాయన్నారు. మణికొండ బిసైడ్ హెచ్‌ఎండబ్ల్యుఎస్‌ఎస్‌బి కమ్యూనిటీహాల్‌లో మణికొండ 13,15,16,19,20 వార్డుల గ్రామ సభలు ఏఈఈ సంజయ్ పర్యవేక్షనలో జరుగుతాయన్నారు. 23వ తేదీన ఎంపీపీఎస్ పుప్పాలగూడ 10,11,2,17,18 వార్డుల గ్రామ సభలు టీపీవో సంతోష్‌సింగ్ పర్యవేక్షనలో జరుగుతాయన్నారు. ఎవరైనా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకోని వారు ఉంటే గ్రామసభల్లో చేసుకోవచ్చునని తెలిపారు.






# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియూఎస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మదగని బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ, మండల మహిళా కన్వీనర్ ముద్దం విజయమ్మ, మండల ఉపాధ్యక్షురాలు బి.నాగరాణి, మండల కోశాధికారి ఆవుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయనగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

### పరిశీలించిన వెల్ఫేర్ అసోషియన్ అధ్యక్షులు వీడెం రమేష్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలను గుర్తించి వసతులు కల్పించేందుకు తమవంతు బాధ్యతగా పని చేస్తున్నట్లు మార్కండేయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయ నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు స్పీడ్‌గా వెళ్తున్నాయన్నారు. ఈ నేపథ్యలో జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈ పనులను సోమవారం పరిశీలించి దగ్గరుండి సిబ్బంది చేత పనులు చేపించామన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# నూతన రేషన్ కార్డు లబ్ధిరుల సర్వేపై కమీషనర్ సమీక్షా సమావేశం

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా పాలన కార్యక్రమం%-% నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వేలో భాగంగా సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అ్యధ్యక్షతన సోమవారం హిమాయత్‌సాగర్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి జరగనున్న వార్డు సభ్యుల నియనిబంధనలను వార్డు ఆఫీసర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, సూపర్‌వైజర్లు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేస్తున్నాం

### శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పట్టణ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు కోసం పక్కాగా ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నట్లు శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాల అమలులో భాగంగా నేటి నుండి 23వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో సభలను నిర్వహించి సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి పథకానికి అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షలు చేపడుతున్నామని తెలియజేశారు. పారదర్శకంగా పథకాల లబ్ధిదారుల ఎంపిక ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణికొండ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌కు సహకరించాలని కమీషనర్ ప్రదీప్‌కుమార్‌కు వినతి



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ బాల్ బాడ్మింటన్ సభ్యులు సోమవారం మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మణికొండ మున్సిపల్ దరిమిలా స్థానిక కౌన్సిలర్, మణికొండ బాల్ బాడ్మింటన్ చీఫ్ పాట్రాన్ ఆలస్యం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కమీషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ బాల్ బాడ్మింటన్ గతంలో జరిగిన గట్టుప్పల్‌లోని తెలంగాణ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌లో ద్వితీయ బహుమతి సాధించారన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రస్తుతం మణికొండ బాల్ బాడ్మింటన్ తరపున మణికొండ అల్కాపూరిలో గల జయశంకర్ పార్కులో ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం నుంచి రాత్రి వరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు ఆడడానికి ఎక్కువ జట్లు పాల్గొనడం వల్ల అవసర నిమిత్తం ఎంజీ పార్కును కూడా వాడుకోవడానికి అనుమతి కావాలని కమీషనర్‌ను కోరామన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు, అధ్యక్షులు ఆనంద్‌రావు, ఉపాధ్యక్షులు బి.హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉపాధ్యాయురాలికి సన్మానం



**సంస్థాన్ నారాయణపుర్, జనవరి 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల పోర్లగడ్డ తండాకు చెందిన కొర్ర చందన గురుకుల పిజిటి ఉద్యోగానికి ఎంపికైంది. బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కొర్ర చందానను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రేమ్ సింగ్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సురేష్ నాయక్, అసోసియేషన్ సభ్యులు వాంకుడోత్ భాన్సీలాల్, ఆంగోతు శంకర్ నాయక్, లచ్చిరామ్ నాయక్, కోర్ర జగ్రామ్, బద్యా నాయక్ పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ ను సృష్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ వాళ్లను దొంగలంటూ సంబోధించడం సరికాదు
- 1969 లో హౌసింగ్ బోర్డ్ ప్రారంభించి 1979 లో నిర్మాణాలు ప్రారంభించింది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వేలాది ఇల్లు నిర్మించింది
- టిడిపి అధికారంలోకి రాగానే వేలం ద్వారా ప్లాట్ల అమ్మకం ప్రారంభించింది
- హౌసింగ్ బోర్డ్ స్థలాలు వేలం వేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే
- టిడిపిలో మీరు మున్సిపల్ వైస్ చైర్మన్ కాదా?
- టిడిపి నుండి టిఆర్ఎస్ లో చేరి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం శుద్ధిచేటు
- టిఆర్ఎస్ లో చేరిన మీరు ఎమ్మెల్యేల ఫిరాయింపు పై మాట్లాడే అర్హత ఉందా?
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 20 (క్రైమ్ మిర్రర్) :** పేద, మధ్యతరగతి వారికి తక్కువ ధరకే వాయిదాల పద్ధతిలో ఇల్లు కేటాయించి రాష్ట్రంలో లక్షలాది మందికి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తాజాగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించిన తీరు పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధన అతిక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటే కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు ఇలాంటి ఇబ్బంది వచ్చిందని ఆయన ప్రశ్నించారు. 1969లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూకట్ పల్లి ప్రాంతంలో హౌసింగ్ బోర్డ్ ద్వారా 1300 ఎకరాలకు పైగా స్థలాన్ని సేకరించి 1979లో అప్పటి ముఖ్య మంత్రి మర్రి చెన్నారెడ్డి హయంలో భరత్ నగర్ నుండి మొదలుకొని కూకట్ పల్లి కాలనీలో నిర్మాణాల ప్రారంభించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి హాయంలో ఒక ఒక్క నిర్మాణం సైతం నిర్మించలేదు. అంతేకాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాయంలో మలేషియన్ టౌన్ని పేరిట నిర్మించిన ఐజయం సంస్థకు 37 ఎకరాలు కేటాయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆలయాలు, మసీదులు, చర్చ్ లకు ప్రభుత్వం అధికారికంగా స్థల కేటాయింపులు జరుపదని, హౌసింగ్ బోర్డ్ స్థలం ప్రభుత్వ ధన నిర్ణయించిన నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లిస్తే కేటాయించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఇంకా టిడిపి వాసన పోలేదని, టిడిపిలో గెలుపొంది టిఆర్ఎస్ లోకి వెళ్లి ఇంకా టిడిపి నాయకులతో దోస్తానా చేస్తున్న మీకు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న ఎమ్మెల్యేలను రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పక్కన బెట్టి దమ్ముంటే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి గెలిచే దమ్ముందా అని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కొన ఊపిరితో ఉందని అందుకే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మతి భ్రమించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై దొంగలు అంటూ పరుష పదజాలంతో మాట్లాడడం ఆయన దివాళకోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ దుకాణం బందు కావడం ఖాయమని భావించి 1999లో అభివృద్ధి చేశానని చెబుతూ తిరిగి టిడిపిలోకి వెళ్తావా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసభ్య పదజాలంతో విమర్శిస్తే భవిష్యత్తులో రాజకీయ పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.



## గాంధీ విగ్రహం దగ్గర ఉన్న జాతీయ జెండాను అధికారులు ఎలా తొలగిస్తారు

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జనవరి 20 (క్రైమ్ మిర్రర్) :** తన సొంత పైసలతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఆ విగ్రహం వద్ద ఉన్న జాతీయ జెండా ను ఎలా తొలగిస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెపిహెచ్బి కాలనీ ఒకటవ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా దిమ్మకు ఎగిరేయకుండా దిమ్మపోలును జిహెచ్ఎంసి అధికారులు కట్ చేశారు దాని పక్కనే ఉన్న కాంగ్రెస్ దిమ్మెకి జాతీయ జెండాను పెట్టడంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి అధికారులను ప్రశ్నించారు. అధికారుల ధోరణి మార్చుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఇకనైనా పక్కన ఉన్న కాంగ్రెస్ దిమ్మెను తొలగించి విగ్రహం ఏర్పాటు చేసిన రోజు ఉన్న పాత దిమ్మకు జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్ బాబురావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి,రాజేష్ రాయ్ , సాయి , గోపి ఎర్రబెల్లి సతీష్ రావు, వెంకటేష్ చౌదరి,పృథ్వి,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావును కలిసిన ఎత్తరి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 20 (క్రైమ్ మిర్రర్) :** మాజీ రాజ్యసభ సభ్యుడు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావును ఆల్విన్ కాలనీ భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుడు ఎత్తిరి రమేష్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల్విన్ కాలనీ 124 డివిజన్ అధ్యక్షుడు ఎత్తరి రమేష్ ని గరికపాటి మోహన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చడానికి కృషి చేయాలని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను నాయకులను అనుసంధానం చేసుకొని రాబోవు కార్పొరేటర్ ఎలక్షన్లలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని, రాజకీయపరంగా బీసీ నాయకుడిగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ లో కూకట్ పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కార్యాలయం ప్రారంభం

**కూకట్ పల్లి, జనవరి 20 (క్రైమ్ మిర్రర్) :** చైర్మన్ తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనల్స్ కార్పొరేషన్ దీపక్ జాన్ ఆశీర్వాదంతో కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పర్యవేక్షణలో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిష్టఫర్ ని సన్మానించి శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డివిజన్లో క్రిస్టియన్ కమిటీలు నియమించి కాంగ్రెస్ పార్టీకి క్రిస్టియన్ మైనార్టీ కి వారధిగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హౌసిటోచర్, జాన్, ఫణీంద్ర కుమార్, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అర్ ఏ పాల్, పొడుగు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలి

### తాగునీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

### జలమండలి యం.డి కి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి

**కూకట్ పల్లి, జనవరి 20 (క్రైమ్ మిర్రర్) :** వేసవి కాలం రానున్న నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలతో పాటు పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎం డి అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ముద్దం నరసింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, మహేశ్వరీ శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్, బాబురావు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కొంతమేరకు చేపట్టి మిగతా పనులను పెండింగులో పెట్టారనీ సత్వరం పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగునీరు కలిసి సరఫరా అవుతుందని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూకట్ పల్లి డివిజన్ జలమండలి అధికారులకు స్థానిక సమస్యలపై ఎక్కటికప్పుడు పిర్యాదు చేస్తున్నప్పటికీ నిధులకొరతతో పనులు జరగడంలేదని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి పైప్లైన్ ఆధునీకరణ, రిజర్వాయర్ల



నిర్మాణం వంటివి పూర్తి చేయడం జరిగిందన్నారు. అరకొరగా మిగిలిన చిన్నపాటి పనులను కూడా ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జలమండలి ఎండీ ప్రత్యేక చొరవ తీసుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించి వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 5 కోట్ల 41 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు నూతన పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న చేవెల్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్. ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఐదు కోట్ల 41 లక్షలతో 9 డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందకరమని, కేంద్ర ప్రభుత్వ అమృత్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వ నిధులు అందరు వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ దాని గురించి తెలుసుకొని అప్లై చేసుకోవాలని నా వంతు సహకారం మీర్పేట్ కార్పొరేషన్ ప్రజలకి ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా బూత్ అధ్యక్షుడు గాలిపటం ఎగిరేస్తూ చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.





## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రాంమూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి- బోయ లింగస్వామి మాదిగ

**చౌటుప్పల్, జనవరి 20(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోరుకునే వారిని రాష్ట్రం నుండి బహిష్కరించాలని అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ని కొట్టి చంపుతామని హత్య చేయడానికి బహిరంగంగా ప్రకటనలు చేస్తూ బెదిరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పశువుల రాంమూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తు చౌటుప్పల్ డివిజన్ ఏసిపికి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చీమ కండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, మండల కార్యదర్శి గుడ్డేటి ప్రవీణ్, మండల కోశాధికారి బొడ్డు గణేష్, ఊదరి భాస్కర్, ఉదరి రమేష్, బర్రె సుధాకర్, కట్టెల లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలి

### 5.41 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 5 కోట్ల 41 లక్ష రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నేడు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఇట్టి అభివృద్ధికి దోహదపడ్డ మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సహకరించిన కాలనీ అసోసియేషన్ సంఘాలు మరియు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి అనేది చేసిన పని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.



# పిల్లల భద్రతే మాకు ముఖ్యం,రోడ్డు ప్రమాద నివారణలో అందరూ భాగస్వాములు కావాలి ఎస్పి అశోక్ కుమార్..!




**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి చే జరిచేయబడిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి.స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి. ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపరాదు.రోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్‌నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ హాజరు కావడం జరిగింది.సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా లో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నరు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సంధర్బంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, %ఙూ% శ్రీనివాస్, %=×% వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు,పోలీస్ సిబ్బంది , స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# మాస్టిన్ కుల హక్కుల కోసం పోరాటం...

**వెనుకబడిన కులాలను ప్రభుత్వం గుర్తించాలి**

**కుల ధ్రువీకరణ ఆర్డిఓ ద్వారా కాదు తాసిల్దార్ ద్వారా మంజూరు చేయాలి**

**మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ళి నర్సయ్య డిమాండ్ ...**



**కోదాడ జనవరి 20 క్రైమ్ మిర్రర్ :** మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని వెనుకబడిన మా కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలని మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య డిమాండ్ చేశారు. ఇటికల మధు అధ్యక్షతన మంగళవారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేటలో కోదాడ మండల మాస్టన్ కుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వెనుకబడిన మా కులం హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, కనీసం కుల ధ్రువీకరణ పత్రం కూడా మండల కేంద్రంలోని తాసిల్దార్ ద్వారా కాకుండా ఆర్డిఓ ద్వారా ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. గత కొంతకాలంగా హక్కుల కోసం పోరాడుతున్నామని అదే ధోరణిని ప్రదర్శించేందుకు పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీల ఏర్పాటు ముగిసిన అనంతరం ఈనెల 25వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ బహిరంగ సభ ద్వారా మా సత్తా ఏంటో చాట్ చెప్తామన్నారు. మండల కమిటీలో స్థానం లేనివారు రాష్ట్ర కమిటీ లో తప్పనిసరిగా స్థానం కల్పిస్తామని, ప్రతి కుల బంధువులు బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మండల కమిటీ అధ్యక్షులు నాగేల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రారాము, కార్యదర్శి సులోమన్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఇటుకల నాగరాజు, నాగిల్లి గోపి, నాగిల్లి చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, ఎంకన్న, చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు



# నాణ్యతతో ఖానాపూర్ కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఖానాపూర్ గ్రామంలో జరుగుతున్న కమ్యూనిటీహాల్ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులు పూర్తి అయితే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా కాంట్రాక్టర్ త్వరితగతిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రోజు రోజుకు బీఆర్ఎస్ పార్టీ మరింత బలమైన శక్తిగా ఎదుగుతుంది

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**

**రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు**

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు బీఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. కార్పొరేషన్ అ్యధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గంగాని రవికుమార్, గంగపాక మహేందర్, బాబురావు, శ్వేత, స్వరూప, భాగ్యలక్ష్మి, జ్యోతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాది కాలంగా ప్రజలకు ఏమి చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమి లేదని మాటలు తప్ప చేతలు లేవని రుజువైందన్నారు. ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగిపోతున్నాయని కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఎన్నికల హామీల అములకై పెద్ద ఎత్తున పోరాటం చేయనున్నట్లు తెలిపారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ కంచుకోటగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వి.రాముడుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# బీసీ సంక్షేమ సంఘం 2025 వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి క్రిష్ణమాచారి**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** మహాత్మా జ్యోతిరావుపులే సావిత్రిబాయి పులే ప్రాంగణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి క్రిష్ణమాచారి ముఖ్య అతిధిగా పాల్గొని బీసీ నాయకులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మోడేపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోవు స్ధానికసవస్థల ఎన్నికల్లో 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి ఎన్నికల్లు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అలాగే రాష్ట్రంలో భర్తీ చేయబోవు నామినేటడ్ పోస్టుల్లో బీసీలకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సుగుణ మహాత్మాజ్యోతిబా పూలే సొసైటీ వ్యస్థాపక అధ్యక్షులు పెళ్ళూరి విజయ కుమార్ గౌరవ అధ్యక్షురాలు రాచమళ్ళ ఉమాయాదవ్ మహిళా అధ్యక్షురాలు రెడ్డెబోయిన వరలక్ష్మి గౌడ సంఘం జిల్లా నాయకులు సుదగాని ఉపేందర్ దొంతగాని వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గున్నారు.

# తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**రాష్ట్ర అధ్యక్షులు గా బానోత్ ఈరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్**





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం నగరం బంజారా భవన్ నందు తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర ముఖ్య నాయకుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోతు శివ నాయక్ మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లకావత్ రాందాస్ రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యామలాల్ పరిశీలకులుగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.రాష్ట్ర అధ్యక్షులు గా బానోత్ ఈరు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్.రాష్ట్ర గౌరవ సలహాదారుగా బిఎల్ వి రత్నాకర్ రాష్ట్ర సహాధ్యక్షులు లావుడియా రాందాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ రాథోడ్ గంగావత్ లింగ నాయక్ కిషన్ రాథోడ్ బానోత్ రంగన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ సింగ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జి వసంత రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ రామకృష్ణ బిక్షపతి జి మాత్రు రాములు బిక్కులాల్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేలోత్ నరేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ధరావత్ హనుమ కొత్త కమిటీలో ఎన్నిక చేయబడినారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులు కాపాడాలని జీవో ఎంఎస్ 3 పునరుద్ధరణ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిఎస్సీ 2008 అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ కల్పించాలని ఉద్యోగ ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడిని నివారించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగా నాయక్ ప్రధాన కార్యదర్శి పాపాలాల్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బద్రునాయక్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ ప్రధాన కార్యదర్శి సపవత్ బాలకృష్ణ నాయకులు సీతారాం రమేష్ శంకర్ రాము రాంజీ బాబూలాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్డీవో ను కలిసిన ఎంపీజే బృందం




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే ) నాయకులు, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ నేతృత్వం లో ఖమ్మం జిల్లా ఆర్డిఓ జి. నరసింహారావు గారిని మర్యాద పూర్వకంగా కలిసి, ఎంపీజే 2025 క్యాలెండర్ ను అందజేసినారు. ఈ సందర్భంగా ఆర్ డి వో ఎంపిజే సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే సభ్యులు జానీ మియా, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

- ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు.
- గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి.
- చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి.
- ఇది నిరంతర ప్రక్రియ. • జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 19 (క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు.ఎస్పీ అశోక్ కుమార్...!

**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పసుల రామ్మూర్తి చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాయిలు మాదిగ



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 20 : మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మంద కృష్ణ మాదిగ పై చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాయిలు మాదిగ డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని సాయిలు అన్నారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చే వారిని రాష్ట్రం నుంచి ఎలా బహిష్కరిస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మాలల్లో ఉన్న కొందరు స్వార్ధ పరులే ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణకు అడ్డుపడుతున్నారని వర్గీకరణ న్యాయబద్ధమైనదే దానిని ఎవరు అడ్డుపడ్డ సాధించి తీరుతామన్నారు. మాలల్లో ఉండబడే కొందరు వారి స్వార్ధ రాజకీయాల కోసం అమాయకమైన మాల సోదరుల పైన రుద్దడం సరికాదని అన్నారు. మందకృష్ణ మాదిగ ని కొట్టి చంపే ధైర్యం ఎవరికి లేదని ఇలాంటి విమర్శలను మానుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు అనే కార్యక్రమంలో జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని డప్పు కళాకారులు మరియు మాదిగ సోదరులు మాదిగ ఉపకుల సంఘ నాయకులు కార్యకర్తలను ఆయన కోరారు.

## ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపాటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలకు రూ.12వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. '2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 6,121 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారి ఆత్మహత్యలకు కారణమైన గత ప్రభుత్వ నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రైతులకు డీలర్ల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. గతంలో తూకంలోనూ లోపాలుండేవి. మూడు, నాలుగు కేజీలు అధికంగా తీసుకునేవారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికంగా తూకం వేయడానికి తావులేకుండా కఠిన నిబంధనలు అమలు చేశాం. ఇప్పుడు భారాస నేతలు ప్రతి జిల్లాకు వెళ్లి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.

## మళ్లీ సత్య లాంటి మంచి సినిమాలే తీస్తా

### దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఎమోషన్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన 'సత్య' 1998లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన విషయం తెలిసిందే. మళ్లీ 27 ఏళ్ల తర్వాత ఈ మూవీ మరోసారి థియేటర్స్‌లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. వర్మ ఎమోషనల్ అవుతూ సోషల్‌మీడియాలో ఓ నోట్ షేర్ చేశారు. 'ఒక సినిమా తీయడమంటే బిడ్డకు జన్మనివ్వడంలాంటిదే. ముక్కలు ముక్కలుగా చిత్రీకరిస్తూ ఉంటాం. కాబట్టి ఫైనల్ అవుట్‌పుట్ ఎలా వస్తుందనేది తెలియదు. షూటింగ్ అయ్యాక దాన్ని చూసినవాళ్లు ఇది హిట్టనో, ఫట్టనో అంటారు. నేను మాత్రం సృష్టించిన అందాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. ఎంతోమందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలిచిన నా సినిమాను లక్ష్యం లేని నా ప్రయాణంలో ఓ అడుగుగా మాత్రమే భావించారు. రెండు రోజుల క్రితం వరకూ అదే అభిప్రాయంతో ఉన్నాను. నేను సత్య మూవీలోని విషాదం చూసి చలించిపోలేదు. నన్ను నేను చూసుకుని ఏడ్చాను. నన్ను నమ్మిన వారందరికీ చేసిన ద్రోహాన్ని తలుచుకుని అపరాధ భావనతో కుమిలిపోయాను. సక్సెస్, అహంకారం తలకెక్కించుకుని తాగుబోతు నయ్యాను. రంగీలా, సత్య హిట్ అవడంతో నా కళ్లు నెత్తికెక్కాయి. అప్పుడే నా విజన్‌ను కోల్పోయాను. ఎలాగో ఆ తప్పులను సరిదిద్దుకోలేను. కాబట్టి దర్శకుడిగా మొదటి స్థానంలో నిలబెట్టే సినిమాలే తీస్తాను. రెండు రోజుల క్రితం నా కన్నీళ్లు తుడుచుకుంటూ నాకు నేను ఇచ్చుకున్న మాట ఇది. 'సత్య' లాంటి సినిమా తీయలేకపోయినా.. అలాంటివి మీ ముందుకు తేవాలనే ఆలోచన కూడా క్షమించరాని నేరం. దీనర్థం నేను 'సత్య' లాంటి చిత్రాలు తీస్తానని కాదు. ఇందులో చూపించిన నిజాయితీ ఇక మీదట ప్రతి మూవీలో చూపిస్తాను. విలువైన సినిమాలే అందిస్తానని మాటిస్తున్నా' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు వర్మ కొత్త వెర్షన్ చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు.




## ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్

### మృతుని కుటుంబానికి రూ.9 లక్షలు అందేలా చర్యలు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడు కోరని మల్లేష్ కుటుంబానికి అండగా నిలుస్తామని వివరించారు. రాజేంద్రనగర్ మండలం హేమావతి పేట్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు కోరని మల్లేష్ అనే కార్మికుడు రోజు వారి పనిలో భాగంగా బండ్లగూడ మున్సిపాలిటీ పరిధిలో కిస్మత్పూర్ టైం స్కూల్ పక్కన గిరిదారి అపార్ట్మెంట్స్ ఐదవ అంతస్తుపైన గతంలో ఉన్న వాటర్ ట్యాంక్ కి క్లీనింగ్ చేయడం కోసం పని చేస్తుండగా మూడవ అంతస్తుపై నుండి కాలుజారి కిందపడి తీవ్ర గాయాలకు గురై అప్పటికప్పుడే మృతి చెందాడు. అయితే కోరని మల్లేష్ కు గత ఏడాది వివాహం జరిగింది. అతని భార్య యాదమ్మ అలియాస్ మీన గర్భవతి. ఈ విషయాన్ని మృతుడి భార్య తమ దృష్టికి తీసుకురావడంతో భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచ్చల కుర స్వామి, కార్మికుడి కుటుంబ సభ్యులతో అపార్ట్మెంట్ దగ్గర, పోలీస్ స్టేషన్ దగ్గర ఆందోళన, నిరసనకు దిగడంతో అపార్ట్మెంట్ అసోసియేషన్ వారితో చర్చలు జరిపి చనిపోయిన కార్మికుడికి రూ.9 లక్షల నష్టపరిహారం ఇచ్చేలా చర్చలు జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాజేంద్రనగర్ మండల నాయకులు శాంతి కిరణ్, మన్యం, చంద్రశేఖర్, బచ్చల కూర శివ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి మంత్రి ఉత్తమ్ ఇలాఖాలో నీటి ఎద్దడి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిని దుస్థితిని కల్పించిందని విమర్శించారు. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యాపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏంటని నిలదీశారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఃూఖాఖ స్టేజ్ -2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారని తెలిపారు. ప్రచారం చేసుకున్నారు గానీ, రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగునీటికి గోస పడితే, మున్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహా మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి, పంట పొలాలకు నీళ్లు అందించాలని సూచించారు. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలన్నారు. మరోవైపు కాళేశ్వరం జలాలతో నిండుకుండలా రంగనాయక సాగర్ ప్రాజెక్టు డ్రోన్ వీడియోను హరీశ్‌రావు ట్విట్టర్‌లో పెట్టారు. వందలాది కిలోమీటర్లు ప్రయాణించి, రంగనాయక సాగర్‌కు గోదావరి గంగ చేరిందని అన్నారు. ఇది కాళేశ్వరం సృష్టించిన అపురూప దృశ్యం.. అద్భుత జల సౌందర్యమని పేర్కొన్నారు. కాళేశ్వరాన్ని బదనాం చేస్తున్న కబోదుల్లారా.. కన్నులు తెరిచి ఈ సుందర దృశ్యం చూడాలని మండిపడ్డారు. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణధార అనే సత్యాన్ని చెరిపేయలేమని గుర్తించాలని సూచించారు.

## పెట్టుబడులకు ఎపి స్వర్గధామం

### పెద్ద ఎత్తున పెట్టుబడులతో రండి

### 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో చంద్రబాబు పిలుపు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉందని, పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో భాగంగా ఏపీలోనూ, యూరప్ లోనూ ఉద్యోగ, ఉపాధి, పెట్టుబడి అవకాశాలపై తెలుగు పారిశ్రామికవేత్తలు ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు పశ్చిమాసియా, అమెరికా దేశాలకు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు తరలివెళ్లారని, ఇప్పుడు యూరప్‌లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వర్కర్లకు ఇమ్మిగ్రేషన్ పాలసీలు అనుకూలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా యూరప్‌లో తెలుగు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించిన పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. యూరప్‌లో క్రిఎ÷-టో తరహా ఆర్థిక వ్యవస్థను స్టార్టప్‌గా పెట్టామని తెలుగు పారిశ్రామిక వేత్తలు వివరించారు. ఏపీని క్రిఎ÷-టోజోన్, క్రిఎ÷-టో ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే అవకాశముందని తెలిపారు. దీనిపై చంద్రబాబు పలు ఆసక్తికర ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఆయన వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎంపీ టీజీ భరత్ ఉన్నారు. ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నారా లోకేశ్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో పూర్తి సానుకూల వాతావరణం ఉందన్నారు. 'మా ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తున్నాం.

# మోడీకి మైనార్టీ...చంద్రబాబుకు మెజార్టీ

### బాబుకు కలసి వస్తున్న కూటమి ఏర్పాటు

### పురోగతిలో అమరావతి, విశాఖ స్టీల్, పోలవరం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఎన్‌డిఎలో భాగస్వామ్యం కావడం, మోడీ అత్తెసరు సీట్లతో గెలవడం ఎపి సిఎం చంద్రబాబుకు కలిసి వస్తోంది. అయితే కొంతమేర ఎపి లభాపడుతుందనే చెప్పాలి. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయాల్లో ఎపి సిఎం చంద్రబాబు ఆచితూచి అడుగు వేయడం వల్ల కలసివస్తోంది. చంద్రబాబు అవసరం ఉంద ఇకనుక మోడీ కూడా కిక్కురుమనకుండా ఉంటున్నారు. లేకుంటే మోడీ తన విశ్వరూపం చూపేవారు. ఇలా అన్ని రాష్ట్రాలకు మోడీ చేయూతను ఇస్తే ఆయా రాష్ట్రాలు అభివృద్ధి చెందగలవు. ఇక్కడ ఆయన తనకు అవసరమున్న మిత్రులకు మాత్రమే అండగా ఉండాలను కోవడం వల్ల మిగతా రాష్ట్రాల్లో వ్యతిరేకత రాగలదు. అయితే కేంద్రంతో చేయి కలిపి నడవడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నిలదొక్కుకుని బలపడాలంటే కేంద్ర సహకారం పూర్తిగా అవసరం. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువిడుపులతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నారు. ఫలితంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. తాజాగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టడానికి 11 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టు కూడా సజావుగా పూర్తికావడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం ముందుకు వచ్చింది. ఇటీవలే కేంద్ర బృందంకూడా ఇక్కడ పర్యటించి ప్రాజెక్టు వివరాలు సేకరించింది. మొత్తంగా ఈ మూడు అంశాలకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉదారంగా



వ్యవహరించారని చెప్పవచ్చు. కేంద్రంలో మోదీ సర్కార్ మూడవ పర్యాయం అధికారం చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకం కావడం వల్ల మాత్రమే ఇది సాధ్యమయ్యిందని చెప్పాలి. లేకుంటే మోడీ ఈ మాత్రం కూడా చేసేవారు కాదు. విశాకను తెగనమ్మడానికి నిర్ణయించుకున్నా ..అనివార్యంగా ప్యాకేజీ ప్రకటించక తప్పలేదు. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చంద్రబాబు చాణక్యం ప్రదర్శిస్తున్నారు. గతంలో కేంద్రంతో విభేదించినందున ఏం జరిగిందో ఆయనకు తెలుసు. ఎన్‌డిఎతో విభేదించి బయటకు రావడం వల్ల ఎపిలో అధికారం పోయింది. తెలుగుదేశం పార్టీకి లోక్‌సభలో 16 మంది సభ్యులు ఉన్నారు. ఈ మాత్రం సంఖ్యా బలాన్ని సమకూర్చు కోవడం మోదీ ప్రభుత్వానికి కష్టం కాదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటిస్తూ..అనకువగా ఉంటున్నారు. ప్రస్తుతానికి చంద్రబాబు అవసరం ప్రధాని మోదీకి, మోదీ అవసరం చంద్రబాబుకు ఉంది. జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బీజేపీ పెద్దలతో సత్సంబంధాలు ఉన్నందున మూడు పార్టీల మధ్య సఖ్యత కూడా ఎపి పురోభివృద్ధికి తోడ్పడుతోంది. అందుకే ప్రైవీటీకరించాలనుకున్న విశాఖ ప్లాంట్ విసయంలో

మోడీ మనసు మార్చుకున్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం మోడీకి కూడా లాభించే విషయమే. రాజధాని అమరావతి నిర్మాణం కోసం కూడా కేంద్రం గత బడ్జెట్‌లో ఆర్థిక సాయం అందించింది. భవిష్యత్తులో అమరావతి కూడా హైదరాబాద్ స్థాయిలో కాకపోయినా గ్రీన్ సిటీగా అభివృద్ధి చెందితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. మూడు రాజధానులు అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన నష్టం కారణంగా ఎపి ఐదేళ్లు వెనకబడి పోయింది. అమరావతిని జగన్ పూర్తి చేసివుంటే ఆ ఖ్యాతి ఆయనకే దక్కేది. రాజధానిపై విషం చిమ్మిన పాపానికి జగన్ భారీ మూల్యం చెల్లించుకున్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు సంక్షేమం అందాలన్నా రాజధాని లాంటి అద్భుత నగరం ఉండాల్సిందే. అమరావతి నిర్మాణం కోసం ఖర్చు చేసే ప్రతి పైసా నుంచి ప్రభుత్వానికి 20 శాతం వరకు పన్నుల రూపంలో వెనక్కు వస్తోంది. మొత్తంగా విశాఖ పునరుద్దరణ జరిగి లాభాల్లో ప్లాంట్ నడిచేలా చేయగలగాలి. అలాగే ఈ నాలుగున్నరేళ్ల కాలంఓ అమరావతిని పూర్తి చేయాలి. పోలవరం కూడా ఇదే సమయంలో పూర్తి కాగలగాలి. గత 14 ఏళ్లచంద్రబాబు పాలనకన్నా, ఈ ఐదేళ్ల పాలనే బాబుకు పరీక్ష. ఇవన్నీ చేయగలిగితనే ప్రజలు నమ్ముతారు.

## రాహుల్‌గాంధీకి ఊటర

### క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రిమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝాకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

## సైఫ్ కేసులో కోర్టులో ఇద్దరు లాయర్ల మధ్య గొడవ

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవపడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడిచేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి అతడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలోనే మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒక టీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు లాయర్లు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడికి న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ సహా చిన్నచిన్న పనులు చేసేవాడు. ఆ ఇల్లు నటుడు సైఫ్ అలీఖాన్‌దని తనకు తెలియదని, కేవలం చోరీ కోసమే అందులో ప్రవేశించినట్టు నిందితుడు తెలియజేసినట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం

### ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు

### విచారణ 27వ తేదీకి వాయిదా


**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరఫు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరఫు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరఫు న్యాయవాది కోరడంతో కేసు విచారణను వచ్చే సోమవారం చేపడతామని జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం తేల్చింది. పదేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికి ఒక్క డిశ్చార్జి అప్లికేషన్?కేడా డిస్పోస్? చేయలేదని రఘురామ తరుపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలుపుతూ.. ఈ విషయంలో సీబీఐ, నిందితులు



ఇద్దరు కుమ్మక్కయ్యారని అనుమానం వ్యక్తం చేశారు. డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు విన్న ఐదుగురు జడ్జిలు ఎలాంటి నిర్ణయం వెల్లడించకుండానే ట్రాన్సఫర్? అవుతున్నారనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇంతవరకు ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్‌పై తుది నిర్ణయం వెలువడకపోవడంతో కుట్రకోణం దాగి ఉందనే సందేహంతో రఘురామ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని.. సుప్రీం కోర్టు, హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ట్రయల్‌లో జాప్యం జరుగుతూనే ఉందని.. కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరఫు న్యాయవాది కోరారు.

## ఏపీ డిప్యూటీ సీఎంకు పటిష్ట భద్రత

### డ్రోన్ ఎగిరివేతపై దర్యాప్తు చేస్తున్నాం : ద్వారకా తిరుమల రావు



**రాజమండ్రి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పటిష్ట భద్రతను కల్పిస్తున్నామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పవన్ భద్రతపై ప్రతీ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నామన్నారు. ఉపముఖ్యమంత్రి ఇంటిపై డ్రోన్ ఎగురవేయడంపై విచారణ చేస్తామని.. పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా? లేదా? అన్నది నిర్ధారిస్తామని చెప్పారు. ఇక పవన్ కళ్యాణ్ ఏజెన్సీ పర్యటనలో భద్రతాపరంగా ఎలాంటి లోపం లేదని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటన తర్వాత వచ్చిన వ్యక్తి ఎవరనే విషయంపైనా విచారణ జరుగుతుందని డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. సోమవారం ఉదయం రాజమండ్రిలో డీజీపీ పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన డీజీపీ.. పవన్ భద్రత అంశాన్ని సీరియస్‌గా విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పవన్ ఇంటిపై డ్రోన్ కెమెరా ఎగిరిన ఘటనపై పోలీస్ శాఖ సీరియస్‌గా దర్యాప్తు చేస్తోందని.. నిన్న సాయంత్రానికి విచారణ పూర్తి కావాల్సి ఉందన్నారు. డ్రోన్ ఎగరడంపై పోలీసులు ముఖ్యమైన సమాచారాన్ని సేకరించారని తెలిపారు. అయితే ఈరోజు కూడా విచారణ కోసం కొంత సమయం కావాలని పోలీసులు అడిగారని.. నేటి సాయంత్రానికి డ్రోన్ కెమెరా ఎగిరిన అంశానికి సంబంధించి మొత్తం విచారణ పూర్తి అవుతుందని డీజీపీ తెలిపారు. గతంలో డిప్యూటీ సీఎం పవన్.. పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించిన సమయంలో ఒక నకిలీ పోలీసు ప్రత్యక్షం కావడం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. దీనిపై మీడియా ప్రస్తావించగా.. ఈ రెండు అంశాలను వేరువేరుగా చూస్తున్నామని

## తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు

### క్రమశిక్షణా కమిటీకి వివరాలు ఇచ్చా

### ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు...అందుకే వాస్తవాలన్నీ క్రమశిక్షణా కమిటీకి వివరాలు ఇచ్చానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11న జరిగిన ఘటనపై తెదేపా క్రమశిక్షణ కమిటీ సభ్యులకు నేరుగా, రాతపూర్వకంగా తన వివరణ ఇచ్చానని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. 'సోషల్ మీడియాలో వచ్చేది వేరు.. జరిగిన వాస్తవం వేరు. కంచె తొలగింపు ఘటన యాదృచ్ఛికంగా జరిగింది. కంచె ఉన్న విషయం అక్కడికి వెళ్లే వరకు తెలియదు. నాపై ఫిర్యాదు చేసిన వాళ్లే ఇవాళ నాతో కలిసి పనిచేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లను ఎవరూ దూరం పెట్టరు. తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు' అని కొలికపూడి అన్నారు. ఈ నెల 11న కొలికపూడి.. ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని తెదేపా గ్రామ కార్యదర్శి భూక్యా రాంబాబు ఇంటికి వెళ్లారు. ఆ గ్రామంలో రాంబాబుకి, ఆయనకు వరుసకు సోదరుడయ్యే... వైకాపా నాయకుడు భూక్యా కృష్ణకు ఎప్పటి నుంచో ఆస్తి తగాదా ఉంది. ఇటీవల గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. ఆ రోడ్డు తన స్థలంలోనే వేశారని.. వివాదం తేలేవరకు రోడ్డుని ఎవరూ వినియోగించడానికి వీల్లేదని కృష్ణ దానిపై కంచె వేశారు. రాంబాబు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. ఆ రోడ్డు దగ్గరకు వెళ్లి కృష్ణ, ఆయన భార్య భూక్యా చంటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తమ ఇంట్లోకి వచ్చి తన భర్తను, తనను కొట్టారంటూ... భూక్యా చంటి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. తెదేపాలోని మెజార్టీ వర్గాలు కూడా ఎమ్మెల్యే వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉన్నాయి. దీంతో సోమవారం ఎమ్మెల్యేను క్రమశిక్షణ సంఘం ముందుకు పిలిపించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు కొలికపూడి వివరణ ఇచ్చారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** తిరుపతి జిల్లా రేణిగుంట-కడప ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. తిరుమల శ్రీవారి దర్శించుకుని హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. రేణిగుంట-కడప ప్రధాన రహదారిలోని కుక్కల దొడ్డి వద్ద ప్రైవేట్ బస్సును కారు ఢీకొనడంతో ఈ ఘటన సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలిద్దరూ అక్కడకక్కడే మృతి చెందారు. హైదరాబాద్ లోని పటాన్ చెరువుకు చెందిన సందీప్ (45) అంజలీదేవి(40)గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న రేణిగుంట ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని,



# నన్ను టార్గెట్ చేస్తూ దిగజారుడు కామెంట్స్.. ఇలాగే వేధిస్తే ఊరుకునేది లేదు!

డబ్బుందన్న గర్వంతో ఎవరినైనా అవమానిస్తారా? దీనికి మన న్యాయవ్యవస్థలో ఆడవారికి ప్రత్యేక రక్షణ కల్పిస్తే బాగుండు అంటోంది హీరోయిన్ హనీ రోజ్ కొంతకాలంగా ఓ బిజినెస్‌మెన్ వేధిస్తున్నాడంటోంది బ్యూటీ. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. నా పేరు వాడితే చాలు ఫ్రీగా పబ్లిసిటీ వస్తుందనుకుంటున్నాడో వ్యక్తి. ఎక్కడపడితే అక్కడ నన్ను మాటలతో వేధిస్తున్నాడు. రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న నేను ఈ వేధింపుల్ని ఎందుకు సహించాలి? నాతో పాటు చాలా మంది సెలబ్రిటీలు అతడి బిజినెస్‌కు సంబంధించిన ఈవెంట్లకు వెళ్తూ ఉండేవాళ్లం. కానీ అతడు తన ఇంటర్వ్యూలలో నన్నే టార్గెట్ చేస్తున్నాడు. ప్రతిసారీ నా పేరే వాడుకుంటున్నాడు. ఇలా ఒకరిగురించి ఇష్టారీతిన మాట్లాడమనేది సంస్కారమనిపించుకోదు. మొదట్లో అతడి మేనేజర్లు కలిసేవారు. తర్వాత ఇతడినీ కలిశాను. అప్పుడు ఎంతో మర్యాదగా మసులుకున్నాడు. కానీ ఓ పబ్లిక్ ఈవెంట్‌లో నన్ను డబుల్ మీనింగ్‌తో పిలిచాడు. ఒకసారి అతడి షాప్‌కు వెళ్లినప్పుడు కూడా మీడియా ముందు నాపై చులకన వ్యాఖ్యలు చేశాడు. అవి నన్నెంతో అసౌకర్యానికి గురి చేశాయి. అప్పుడు నేను మౌనంగానే ఉన్నాను. కానీ ఇంటికి వెళ్లాక ప్రోగ్రామ్ నిర్వాహకులకు కాల్ చేసి నాపై చీప్ కామెంట్లు చేస్తే సహించేది లేదని చెప్పాను. అప్పటినుంచి తన ప్రోగ్రామ్స్‌కు వెళ్లడమే మానేశాను. అయితే నేను హాజరైన ఓ ప్రోగ్రామ్‌కు అతడు గెస్టుగా వచ్చాడు. అతడు వస్తున్నాడన్న విషయం నాకు తెలియదు. అక్కడికి వెళ్లాక నాతో డైరెక్ట్‌గా మాట్లాడలేదు కానీ అందరిముందు మళ్లీ నాపై చవకబారు వ్యాఖ్యలు చేశాడు. తర్వాత మరోసారి తన బిజినెస్ ప్రమోషన్స్‌లో పాల్గొనమని ఆఫర్ ఇచ్చాడు. నేను కుదరదన్నాను. అతడి మేనేజర్.. ఇంకోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. కానీ నేను వారి ఆఫర్‌ను తిరస్కరించాను.




# అమెజాన్ ప్రైమ్‌లో ట్రెండ్ అవుతున్న 'లవ్‌రెడ్డి'

అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి జంటగా నటించిన చిత్రం 'లవ్ రెడ్డి' యువ దర్శకుడు స్మరన్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతేడాది అక్టోబర్ 18న థియేటర్స్‌లో రిలీజ్ అయి మంచి టాక్‌ని సంపాదించుకుంది. తాజాగా ఈ మూవీ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ సంస్థలు ఆహా, అమెజాన్ ప్రైమ్ వీడియోలలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. అమెజాన్ ప్రెమ్‌లో నేషనల్ వైడ్ ట్రెండింగ్‌లో ఈ చిత్రం నిలిచింది. తమ సినిమా ప్రేక్షకులకు ప్రైమ్ వీడియో ద్వారా మరింతగా రీచ్ కావడం పట్ల మూవీ టీమ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమా కథంతా ఆంధ్ర-కర్ణాటక బార్డర్‌లో ఉన్న ఓ గ్రామంలో జరుగుతుంది. నారాయణ రెడ్డి(అంజన్ రామచంద్ర)కి 30 ఏళ్ల వయసు వచ్చినా పెళ్లి కాదు. ఇంట్లో వాళ్లు ఎన్ని సంబంధాలు చూసినా అమ్మాయి నచ్చలేదని రిజెక్ట్ చేస్తుంటాడు. ఓ సారి బస్‌లో దివ్య(శ్రావణి రెడ్డి)అనే అమ్మాయిని చూసి తొలి చూపులోనే ప్రేమలో పడతాడు. అప్పటి నుంచి లవ్‌రెడ్డిగా మారి ఆ అమ్మాయియే లోకంగా బతుకుతాడు. దివ్య కూడా నారాయణ రెడ్డితో స్నేహం చేస్తుంది. పేమ విషయాన్ని చెప్పకుండానే ఇద్దరు బాగా క్లోజ్ అవుతారు. ఓ రోజు ధైర్యం చేసి నారాయణ తన ప్రేమ విషయాన్ని దివ్యతో చెబుతాడు. దివ్య మాత్రం అతని ప్రపోజల్‌ని రిజెక్ట్ చేస్తుంది. ప్రాణంగా ప్రేమించిన నారాయణ రెడ్డిని దివ్య ఎందుకు రిజెక్ట్ చేసింది? ఆమె నిజంగానే నారాయణను ప్రేమించలేదా? దివ్య ఎంట్రీతో నారాయణ రెడ్డి లైఫ్ ఎలా టర్న్ అయింది? వీరి ప్రేమ కథ చివరికి ఎక్కడికి చేరింది? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# కర్ణాటకకు డ్రాగన్?

ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' (ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించనున్నారని తెలిసింది. కాగా ఈ సినిమా చిత్రీకరణను ఈ నెల మూడో వారంలో ప్రారంభించనున్నారని ఫిల్మ్‌నగర్ సమాచారం. కర్ణాటక లొకేషన్స్‌లో తొలి షెడ్యూల్‌ను ప్రశాంత్ నీల్ ప్లాన్ చేశారని టాక్. ఇక విదేశాల్లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను పూర్తి చేసుకుని, ఆల్రెడీ హైదరాబాద్ చేరుకున్నారు ఎన్టీఆర్. సో... ఈ నెలాఖర్లో 'డ్రాగన్' మూవీ కోసం ఎన్టీఆర్ కర్ణాటకకు వెళ్తారని ఊహించవచ్చు. మరోవైపు ఎన్టీఆర్ హిందీలో 'వార్ 2' అనే మూవీ చేస్తున్నారు. హృతిక్ రోషన్ మరో హీరోగా నటిస్తున్న ఈ మూవీకి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. స్పై యాక్షన్ డ్రామా 'వార్ 2' చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది.



# బాలీవుడ్‌లో దూసుకెళ్తున్నా రష్మిక..

## ఈ ఏడాది మూడు సినిమాలు!

హీరోయిన్ రష్మికా మందన్నా కెరీర్‌లో రానున్న తొలి హారర్ మూవీ 'థామా'. ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నారు. హారర్ మూవీ 'వంజ్య'తో హిట్ కొట్టిన దర్శకుడు ఆదిత్యా సర్పోత్తా ఈ సినిమాకు దర్శకుడు. 'బాలీవుడ్ నిర్మాత దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ మూవీ చిత్రీకరణ గత ఏడాది విడుదలైంది. తొలి షెడ్యూల్‌ను ముంబైలో జరిపారు. సెకండ్ షెడ్యూల్‌ను గతేడాది డిసెంబరు చివరి వారంలో ఢిల్లీలో ప్రారంభించారు. న్యూ ఇయర్ బ్రేక్ తీసుకుని, మళ్లీ ఈ వారంలో 'థామా' చిత్రీకరణను ప్రారంభిస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.